www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 16, నవంబర్ 2025 పేజీలు:4

## బకాయిదారులను వదిలేది లేదు..



- పాలకుర్తి సోమేశ్వరాలయ ఈవో భాగం లక్ష్మి ప్రసన్న

3

# రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు

## ధాన్యం లారీకి ఎత్తిన తర్వాత రైతులకు సంబంధం లేదు

- మిల్లర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు
- కొనుగోలు కేంద్రాల వద్ద పూర్తిస్థాయి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి
- ఎమ్మెల్యే మేఘారెడ్డి



ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రం నుంచి రైతుల ధాన్యాన్ని ఒక్కసారి లారీల్లోకి ఎత్తిన తర్వాత రైతులకు ఎలాంటి సంబంధం లేదని, ఏదైనా కొనుగోలు కేంద్రంలోనే పరిష్కరించుకోవాలన్నారు. మిల్లర్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. పూర్తి వివరాలు 2లో..



## సాగు న్యాయ యాత్రకు రైతుల మద్దతు అవసరం

- రేపు పెద్దవంగరను సందర్శించనున్న భూమి సునీల్
- భూ సమస్యల పరిష్కారానికి ఉచిత న్యాయ సాయం
- లీఫ్స్ సంస్థ న్యాయ సలహాదారు కరుణాకర్ దేశాయ్

2

## ఎంజీ యూనివర్సిటీలో సమస్యలు..

- గ్రౌండ్‌లోకి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- ఫ్యాకల్టీ, ర్యాగింగ్, విద్యార్థుల సమస్యలను విన్న తీన్మార్ మల్లన్న

2



# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు



**-ధాన్యం లారీకి ఎత్తిన తర్వాత రైతుకు సంబంధం ఉండదు.**

**-మిల్లర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు.**

**-కొనుగోలు కేంద్రాల వద్ద పూర్తిస్థాయి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి. -ఎమ్మెల్యే మేఘారెడ్డి.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:
వరి ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి రైతుల ధాన్యాన్ని లారీల లోకి ఎత్తిన తర్వాత రైతులకు ఎలాంటి సంబంధం ఉండదని ఏం సమస్యలున్నా కొనుగోలు కేంద్రంలోనే పరిష్కరించి ధాన్యాన్ని తీసుకోవాలని మిల్లర్లతో రైతులకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని చెప్పారు. మిల్లర్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, తహసిల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో పరిణత, ఏపీఎం సక్రు నాయక్, పామిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సిద్దయ్య, మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీ ఉమెన్ డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలం

**-రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:
వనపర్తి, మహబూబ్ నగర్ జిల్లాలలో మైనారిటీ ఉమెన్ డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ ఉమెన్ డిగ్రీ కళాశాలల మాదిరిగానే తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ తరపున కూడా మైనారిటీ ఉమెన్స్ కు డిగ్రీ కళాశాలలు మంజూరు చేయాలని తాను ప్రభుత్వానికి విన్నవించగా మైనారిటీ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ డిపార్ట్మెంట్ నుంచి సానుకూలత వ్యక్తం అయినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు నవంబర్ 3న, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ నుండి ఉత్తర్వులు జారీ అయినట్లు ఆయన తెలిపారు.



# మహాత్మా గాంధీ యూనివర్సిటీ సమస్యలపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గ్రౌండ్‌లోకి

నల్లగొండ, నవంబర్ 14 (ఫోకస్ న్యూస్)
సమర్థవంతం కాని ఫ్యాకల్టీ, యూనివర్సిటీ లోపాలు, ర్యాగింగ్ అంశాలపై విద్యార్థుల ఆవేదనను సుదీర్ఘంగా విన్న మల్లన్న, మీ భవిష్యత్తు భద్రంగా ఉండాలి, అందుకే నేనే ముందుకు వచ్చాను మల్లన్న ధీమా! ఫ్యాకల్టీ నాణ్యత లేకపోవడం పై కఠిన ఆదేశాలు, పుస్తకాలు చూడకుండా డౌట్స్ క్లియర్ చేసే ఫ్యాకల్టీ పెట్టాలి అని మల్లన్న స్పష్ట హెచ్చరిక, విద్యార్థుల సమస్యలను వీసి తీసుకెళ్లి తక్షణ చర్యలు చేపట్టమని ఆదేశించిన మల్లన్న, భారత విద్యా వ్యవస్థపై మల్లన్న ప్రశ్నలు, అసెంబ్లీలో ఉన్న సగం మంది ఎమ్మెల్యేల, ఎంపీలు టెన్త్ పాస్ కాలేదు. రాజకీయా నాయకులే విద్యను నాశనం చేస్తున్నారు. విద్యకు భారతదేశం లోనే తెలంగాణ రాష్ట్రం మాత్రమే అతి తక్కువ ఖర్చు చేస్తుంది. విద్యార్థులతో కలిసి లంచ్ చేసి, హాస్టల్ క్యాంపస్ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన మల్లన్న, వీసీ అల్తాఫ్ హుస్సేన్‌తో రెండు గంటల హై లెవల్ మీటింగ్, వెంటనే పరిష్కారాలకు ఆదేశాలు, మీ సౌకర్యాల కోసం అధికారులపై ఒత్తిడి పెంచి, మీ మౌలిక సదుపాయాలు లోటు లేకుండా చూస్తాను. ప్రపంచవ్యాప్తంగా ఎంజియూ 557వ స్థానం, భారతదేశం టాప్ 300లో ఒక్క ఇన్స్టిట్యూట్ లేకపోవడం దురదృష్టం అని మల్లన్న వ్యాఖ్య,
మంచి చదువుతో ఎంజీయూకి మంచి పేరు తీసుకురావాలి ఇదే మీ భవిష్యత్తు బలం.

# నూతన సీసీ రోడ్ల నిర్మాణం .. పట్టణ అభివృద్ధి నా లక్ష్యం





**ఎమ్మెల్యే .భూక్యా మురళీ నాయక్**

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు
నవంబర్ 15
మహబూబాద్ జిల్లాలోని నూతన సీసీ రోడ్ల నిర్మాణం పనులకు పట్టణ అభివృద్ధికి తమ వంతు కృషి. చేస్తానని నియోజకవర్గ ఎమ్మెల్యే .భూక్యా మురళీ నాయక్ అన్నారు. శనివారం జిల్లాలోని మున్సిపాలిటీ పరిధిలో ఆర్టీసీ కాలనీలో %ాణఖీ% నిధులతో మంజూరైన సుమారు 5లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్లనిర్మాణ పనుల్లో ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పట్టణ ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు,ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమలక్షమని కొనియాడారు.నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలీ, నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు,వార్డుల సమస్యలు తమ దృష్టి తీసుకురావాలని తెలిపారు, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సోలిపూర్ రవికి మాతృవియోగం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



ఖిల్లా గణపురం మండల మాజీ జెడ్పిటిసి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సోలిపూర్ రవి (తీనేటి రవీందర్ రెడ్డి) మాతృమూర్తి తీనేటి పద్మమ్మ అనారోగ్యంతో బాధ పడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందారు. మండలంలోని సోలిపూర్ గ్రామానికి చెందిన ఆమె గత కొన్ని రోజులుగా హైదరాబాద్ లోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా ఆదివారం సోలిపురం గ్రామంలో ఉదయం 11 గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో అందరితో కలివిడిగా ఉంటూ ఆప్యాయంగా పలకరించే ఆమె ఇక లేరన్న విషయం తెలుసుకొని గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరి వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరారు.




# నూతన వధువును ఆశీర్వదించిన ఎమ్మెల్యే మేఘూరెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
వనపర్తి పట్టణంలోని గాంధీ నగర్ కాలనీకి చెందిన సాక్షి రిపోర్టర్ గోర్ల రాజు మేనకోడలు వివాహ ప్రధాన కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘూరెడ్డి హాజరై ముందస్తు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నూతన వధువు కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగి ఆత్మీయంగా పలకరించారు. కార్యక్రమంలో సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చందర్, మాజీ కౌన్సిలర్స్ బాపనిపల్లి వెంకటేష్, పద్మ పరశురాం, చుక్క రాజు, ఎన్ ఎస్ యు ఐ నేత శ్రీకాంత్, చిట్యాల రఘుపతి రావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధ్యార పోగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ సస్పెన్షన్ పై గవర్నర్, చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**


APPEAL against 'VIOLATION OF LAW
(wholly unjustified SUSPENSION by the District Collector, Wanaparthy)

మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో నెలకొన్న చిన్నపాటి సమస్యలను బూచిగా చూపి తనపై అక్రమ సస్పెన్షన్ కు కారకుడైన జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారిపై చర్యలు తీసుకోవాలని వనపర్తి బాలుర మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల సస్పెన్షన్ కు గురైన ప్రిన్సిపాల్ ఆనంద్ బాబు శనివారం రాష్ట్ర గవర్నర్ తోపాటు ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కి ఫిర్యాదు చేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ పాఠశాలలో ఇతర విద్యార్థులకు సీట్ల సదుపాయం కల్పించాలని జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి తీవ్ర ఒత్తిడి తేగ నిబంధనలకు విరుద్ధంగా తాను ఆయన సిఫారసును వెనక్కి పంపడం వల్ల తనపై మూడు రకాల అంశాలపై కలెక్టర్ కు నిరాధార ఆరోపణలతో ఫిర్యాదు చేయడంతో తాను సస్పెన్షన్ కు గురై తీవ్ర మనస్థాపానికి గురయ్యానని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. రాష్ట్ర గవర్నర్ తో పాటు ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ లు తన సస్పెన్షన్ పై నిష్పాక్షికంగా విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరారు. అలాగే తనపై అక్రమ సస్పెన్షన్ కు సిఫారసు చేసిన జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పుల్లారెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న



**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 15**
సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో. పార్టీఆధ్వర్యంలో ఈరోజు .కామ్రేడ్ పుల్లా రెడ్డి 42వ వర్ధంతి సభ ఈనెల 19న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటలకు. జరుగు సభ.పోస్టర్.ను ఆవిష్కరించారు. పార్టీ కార్యకర్తలు, రైతు-కార్మికులు, యువత పాల్గొని అమరుడికి నివాళ్లు.అర్పించారు.
సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న మాట్లాడుతూ భూమి కోసం , భుక్తి కోసం పీడిత ప్రజల, ముక్తి కోసం పుల్లా రెడ్డి ఉద్యమంలో జీవించి ఉన్నారు. ప్రతిఘటన ఉద్యమాలతోపాటు అధ్యయనం-రచనలు అనే ద్వంద్వాయుధాన్ని సమర్థవంతంగా నడిపిన ఆయన సిద్ధాంత ప్రతిభ ఈ రోజున మనకు దిక్సూచి. అని అన్నారు. అంతేకాకుండా అసమానతలు, దోపిడి, పీడన ఉన్నంతకాలం ప్రతిఘటన.ఉంటుంది. ఇది ఒక వ్యక్తి లేదా సంస్థ కాదు ఇది భూస్వామ్య-కార్పొరేట్-సామ్రాజ్యవాద దోపిడీ వ్యవస్థపై వర్గపోరాటఆచరణాత్మక రూపం. అని అన్నారు. దోపిడీ ఉన్నంత వరకు ప్రతిఘటన ఉద్భవిస్తుంది, బలపడుతుంది, భూకబ్జాలు . కార్పొరేట్ దాడి.ఉదాహరణ: అని చెప్పుకోవచ్చు.పోలవరం ప్రాజెక్టు పేరిట 3 లక్షల మంది ఆదివాసీలు స్థానభ్రంశంబీ 2 లక్షల ఎకరాల భూమి అధనీ, అంబానీ సంస్థలకు..ఇది కేవలం భూమి కాదు .ఆదివాసీ సంస్కృతి, జీవనోపాధి నిర్మూలన. పుల్లా రెడ్డి సిద్ధాంతం.భూమి లేని రైతు జీవచ్ఛవం. ఆర్థిక అసమానత ధనిక పేద అంతరంఉదాహరణ: 2025లో భారతదేశంలో .ధనికులు 40సంపద .అదానీ సంపద 1 లక్ష కోట్లు పెరిగితే, 70 కోట్ల మంది రోజుకు .150 కంటే తక్కువతో జీవిస్తున్నారు.ఇది అర్ధ-సామంత వ్యవస్థ కాదు కార్పొరేట్ సామంతవాదం. నక్సలైజం ఈ తరానికి ప్రతిఘటన రూపం.కార్మిక హక్కుల రద్దుఉదాహరణ.లేబర్ కోడ్‌లతో 44 చట్టాలు రద్దుబీ 12 గంటల పని దినం, హైర్ ఫైర్ స్వేచ్ఛ. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణలో 20,000 మంది ఉద్యోగాలు ప్రమాదంలో. ఉన్నవి.పుల్లా రెడ్డి.కార్మికుడు యంత్రం కాదు వర్గ శత్రువురాజ్య అణచివేత చట్టాల దుర్వినియోగం బుద్ధిజీవులు 7 సంవత్సరాలుగా జైలు. ఎన్‌కౌంటర్లు: 2024లో తెలంగాణలో . బూటకపు ఎన్ కౌంటర్లు మావోయిస్టులను హత్య. ఇది ఫాసిస్ట్ ధోరణి ప్రతిఘటనను అణచివేత ద్వారా నక్సలైజాన్ని అంతం చేయడం అసాధ్యం. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం 1946-51: 4,000 గ్రామాలు విముక్తి.నక్సల్బరీ 1967: రైతు తిరుగుబాటు న్యూడెమోక్రసీ.ప్రస్తుతం: రాజకీయ-సాంస్కృతిక ప్రతిఘటన.పుల్లా రెడ్డి: "సాయుధ పోరాటం ఒక దశ మాత్రమే %-% విప్లవం ఒక ప్రక్రియఎరిన. పుస్తక ఆవిష్కరణ పూర్తి పుస్తకం:%-% పుల్లా రెడ్డి రచనలు భూసమస్య,.వర్గపోరాటం, సిద్ధాంతం. ఉద్యమ అనుభవాల తెలంగాణ పోరాటం నుంచి నేటి ప్రతిఘటనల వరకు ఉంటుంది. అని అన్నారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న. డివిజన్ నాయకులు తండ సురేష్ ఐ ఎఫ్ టీ.యు. డివిజన్ కార్యదర్శి ఎస్.కె.సాజన్ .పిడిఎస్యు డివిజన్ కార్యదర్శి ఉడుత వేణు రాములు తదితరులు పాల్గొన్నారు..

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆకస్మిక తనిఖీ



## అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 15**
తొర్రూరు మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనకి చేసిన అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో.ఈ సందర్భంగా వారు కేంద్రంలోని ధాన్యాన్ని, రిజిస్టర్ లను పరిశీలించి రైతులతో మాట్లాడారు, ప్రభుత్వం సూచించిన విధంగా కేంద్రాలు నిర్వహించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, రైతుల సౌకర్యార్థం త్రాగునీరు టెంట్స్ చైర్స్ సదు-పాయాలు కల్పించాలని తెలిపారు, రవాణా చేయు విషయం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకొని పకడ్బందీగా ఉండాల న్నారు, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్సు, ప్యాడి క్లీనర్స్ వేయింగ్ మిషన్స్ మ్యాచ్చర్స్ మిషన్లు గన్ని సంచులు లను సిద్ధంగా ఉంచుకోవాలీ,ప్రస్తుత వాతావరణ పరిస్థితులను రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ జాగ్రత్తపరిచాలన్నారు, కొనుగోలు చేసిన ధాన్యం వివరాల రైతులను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు పడేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు, సన్న వడ్లు, దొడ్డు వడ్లు, కేంద్రాలను వేరువేరుగా ఏర్పాటు చేయాలన్నారు,జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఇప్పటికే ప్రత్యేక అధికారులు అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీలు నిర్వహించి ఇలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,



# బకాయిదారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు

## దేవస్థానం ఈవో భాగం లక్ష్మి ప్రసన్న.

**నేటి ఫోకస్ న్యూస్ పాలకుర్తి.నవంబర్ 16**
గౌరవ జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారుల ఆదేశాలను అనుసరిస్తూ... పాలకుర్తి సోమేశ్వరాలయంలో కాంట్రాక్టర్లు బకాయిలు ఉన్న వారికి నోటీసులు ఇచ్చి, వారినుండి పూర్తి బకాయిలు వసూలు చేస్తామని దేవస్థానం ఈఓ భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. దేవాలయంలో అన్ని నిబంధన ప్రకారమే జరుగుతున్నాయని, బకాయి దారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ మౌఖిక ఆదేశాల మేరకు మరొక్కసారి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయిస్తామన్నారు. కేసు నమోదు అయ్యాక కోర్టు ద్వారానైనా బకాయిలు వసూలు చేస్తామని, ఇందులో ఎలాంటి అపోహలకు తావులేదని చెప్పారు.ఇందులో.ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు అన్నారు